క్లుప్తంగా

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రవికుమార్

చీరాల/చీరాల అర్బన్: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దిన వేడుకలను మంగళవారం చీరాల ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించారు. ఈసందర్భంగా కాలేజీలో మహిళా అధ్యాపకులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. మానసిక వైద్య నిపుణులు పేర్లి సందీప్ మాట్లాడుతూ మనకి మంచి జరుగుతుందని నమ్మకం ఉండాలని, నమ్మకం లేకపోవడం వలనే ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ పి.శ్రీదేవి, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పి.శ్రీకాంత్ పాల్గొన్నారు. పట్టణంలోని వైపే ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రమణమ్మను కళాశాల అధ్యాపకులు సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.విజయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కొరిశపాడులో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సీడీపీవో కృష్ణకుమారితో పాటు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లను శాలువాలతో సన్మానించారు. రిసోర్స్‌సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక అప్పగింత



పాపను తండ్రికి అప్పగిస్తున్న ఎస్సై శివకుమార్

మేదరమెట్ల: ఇంటి వద్ద నుంచి బడ్డీ కొట్టుకు వెళ్లి వస్తానని చెప్పి వచ్చిన పాప తప్పిపోవడంతో పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈఘటన మేదరమెట్ల మసీదు వద్ద జరిగింది. ఎస్సై శివకుమార్ వివరాల మేరకు.. స్థానిక మసీదు వద్ద నివాసం ఉంటున్న షేక్ ఖాసీం సైదా కుమార్తె హర్షియా సుల్తానా మంగళవారం ఉదయం బడ్డీ కొట్టులో కొనుక్కొని వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వచ్చింది. దారిలో తప్పిపోయిందో లేక ఎవరైనా బస్టాండ్‌కు తీసుకువచ్చారో కానీ బస్టాండ్ ఆవరణలో ఏడుస్తూ స్థానికులకు కనిపించింది. దీంతో వారు పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే ఎస్సై సిబ్బందిని పంపించి పాపను పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రుల గురించి ఆరాతీశారు. తల్లిదండ్రులు మసీదు సెంటరులో నివాసం ఉంటునట్లు తెలపడంతో తండ్రిని స్టేషన్‌కు పిలిపించి పాపను అప్పగించినట్లు చెప్పారు.

ఆటో ఢీ, ఇద్దరి మహిళలకు గాయాలు

అద్దంకి రూరల్: శింగరకొండ తిరునాళ్లకు వెళ్తున్న ఇద్దరు మహిళలను ఆటో ఢీకొట్టడతో గాయాలయ్యాయి. ఈఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు.. అద్దంకి నుంచి శింగరకొండ తిరునాళ్లకు ఆటోలో వెళ్తున్నారు. శింగరకొండ సమీపంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఆటో దిగి మహిళలు రోడ్డు దాటుతుండగా మరో ఆటో వచ్చి ఢీకొట్టింది. ఇరువురికి గాయాలవడంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు

కారుబోల్తా-ఐదుగురికి గాయాలు

బల్లికురవ: రోడ్డు మార్జిన్‌లో ఆగిన ఉన్న బైకును ఢీకొట్టి కారు పల్టీ కొట్టింది. ఈఘటన మంగళవారం సాయంత్రం మేదరమెట్ల–నార్కెట్‌పల్లి కాసు బ్రహ్మానందరెడ్డి రోడ్డులోని సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు గ్రామ సమీపంలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం టీఎస్ 12 ఎయూ 3162 నెంబర్ గల కారు చెన్నై నుంచి హైద్రాబాద్ వెళ్తోంది. కొమ్మాలపాడు దాటగానే బైకును ఢీకొట్టి వైడర్ ఎక్కి మార్జిన్‌లోకి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దెబ్బతింది. కారులో ముగ్గురు పెద్దలు, ఇద్దరు పిల్లలు ప్రయాణిస్తున్నారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన చెన్నైకి చెందిన వారుగా స్థానికులు చెప్తున్నారు. హైవే అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో క్షతగాత్రులకు చికిత్స అందించారు.

అంగన్‌వాడీ సేవలతో మేలు

అద్దంకి: అంగన్‌వాడీల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంతమాగులూరు ప్రాజెక్టు సీడీపీవో సుధ అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మండల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ శేషు, ఎంపీడీవో సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అందులో భాగంగా మహిళలకు మ్యూజికల్ చైర్స్, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు హాజరయ్యారు.

ఎక్కడైనా ఆమెనే.. ఎందులోనైనా ఆమెనే

● నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చీరాల రూరల్: మహిళలు మహారాణులు అనే పదానికి మన మహిళలు అచ్చుగుద్దినట్లు సరిపోతారు. ఒకప్పుడు వంట గదికే పరిమితమైన మహిళలు ఇప్పుడు చదువుతో పాటు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా విధులు నిర్వహిస్తూ ఔరా అనిపిస్తున్నారు. రోడ్డుపై నడిచే ఆటో దగ్గర నుంచి గాలిలో వెళ్లే విమానం వరకు అవలీలగా నడిపేస్తున్నారు. పురుషులతో సమానంగా రాజకీయ రంగంలో కూడా రాణిస్తున్నారు. కోర్టుల్లో తీర్పులు ఇచ్చే న్యాయమూర్తులు, దొంగలకు బెండుతీసే పోలీసు ఉద్యోగాల్లో కూడా మహిళలే కీలకంగా ఉన్నారంటే ఏ మాత్రం అతిశయోక్తికాదు. అలానే ప్రభుత్వ శాఖలలో మహిళలు విధులు నిర్వర్తిస్తూ పురుషులతో ఏ మాత్రం తగ్గకుండా కష్టించి పనిచేస్తున్నారు. చీరాలలో వివిధ కీలక శాఖలలో మహిళలు విధులు ఎంతో గర్వకారణంగా ఉందంటూ ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారు.

తీర్పు ఇచ్చే మహిళా న్యాయమూర్తులు...

రెండు లక్షలకుపైగా జనాభా కలిగిన చీరాలలో మూడు కోర్టులు పనిచేస్తున్నాయి. ఆయా కోర్టుల్లో మహిళా న్యాయమూర్తులు పనిచేయడం విశేషం. ముగ్గురు మహిళా న్యాయమూర్తులు ఎంతో నేర్పుతో ఓర్పుతో తీర్పులు తీర్చుతూ తమ విధులను ఎంతో అంకిత భావంతో నిర్వర్తిస్తున్నారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తిగా ఎం. శుభవాణి విధులు నిర్వర్తిస్తుండగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా షేక్ రెహానా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా షేక్ నిషాద్ నాజ్‌లు వ్యవహరిస్తున్నారు.



సరోజిని దేవి, ఆర్డీవో

ఎమ్మెల్సీగా పోతుల సునీత..



చీరాలలో ఎమ్మెల్సీగా పోతుల సునీత మూడో సారి బాధ్యతలు నిర్వర్తించడం విశేషం. ఎటువంటి సమస్య అయినా సరే ఆమె వద్దకు వెళ్తే తక్షణమే స్పందిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు. రాజకీయాల్లో కూడా పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. ఇక మున్సిపల్ కౌన్సిలర్లుగా పురుషులతో సమానంగా మహిళా కౌన్సిలర్లు ఉండడం విశేషం. రెవెన్యూ శాఖలో ఆర్డీవోగా సరోజిని వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రకాశం జిల్లాగా ఉన్న సమయంలో చీరాలకు ఆర్డీవో పోస్టులేదు. బాపట్ల జిల్లా అయిన తరువాత చీరాలకు ఆర్డీవో పోస్టును కేటాయించారు. మొదటగా ఏర్పడిన బాపట్ల జిల్లాకు చీరాలలో ఆర్డీవో పోస్టును ఏర్పాటు చేశారు. చీరాలకు ఆర్డీవో పోస్టు వేయడమే కాకుండా ఒక మహిళను నియమించడం చూస్తే మహిళా శక్తి ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

మగవారితో సమానంగా పనిచేస్తూ..

జే.పంగులూరు: అధునిక యుగంలో స్త్రీలు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో తమ ప్రతి భను కనపరుస్తున్నారు. టైలరింగ్ విషయంలో స్త్రీలు మగవారికి దీటుగా షాపులు నడుపుతూ కుంటుంబ పోషణలో భర్తకు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. కొందరు స్త్రీలు టైలరింగ్ షాపులు రన్‌చేస్తుంటే, కొందరు ఆడవాళ్లు ఇంటి వద్దనే బట్టలు కుటుంకుంటూ జీవనం సాగిస్తున్నారు. తమకు వచ్చిన విద్యను తోటివారికి నేర్పుతూ జీవనోపాధి కల్పిస్తున్నారు.

మగవారి బట్టలు కూడా కుడతాను..



నా భర్త నేను కలసి సొంతగా టైలరింగ్ షాపు నిర్వహిస్తున్నాం. ఇద్దరం కలిసి గత మూడు దశాబ్దాల నుంచి ఈ వృత్తిలో కొనసాగుతున్నాం. ఈ పనిచేసి ఇద్దరు పిల్లలను చక్కగా చదివించుకున్నాం. అడవారి దుస్తులే కాకుండా మగవారి బట్టలు కూడా కుడతాను.

ఎం.రాజ్యలక్ష్మి, పంగులూరు

నాతోటి మహిళలకు కుట్టు మిషన్ నేర్పిస్తున్నాను..



నేను ఇంట్లోనే మిషన్ కుడతాను. అంతేకాక నాతోటి మహిళలకు కూడా మిషన్ పనినేర్పిస్తున్నా. నావంతు నేను కష్టపడి అర్థికంగా నిలదొక్కు కుంటున్నాను. ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నా. ఈవృత్తి సంతోషంగా ఉంది.

ఎం సుమతి, పంగులూరు



చెన్నైలో కరుణానిధి జీవిత చరిత్రను ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందిస్తున్న మహిత (ఫైల్)

ఎన్నో కళాఖండాలు ఆమె సొంతం..

కారంచేడు: మండలంలోని స్వర్ణ గ్రామానికి చెందిన అన్నం నరశింహారావు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఈయనకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె అన్నం మహిత చీరాలలోని ఒక ప్రైవేటు కాలేజీలో డిగ్రీ (బీఏ) చదువుతూ తనకు తెలియకుండానే సూక్ష్మ కళపై మక్కువ పెంచుకున్నారు. ఇంట్లో ఖాళీ సమయంలో బియ్యం, పప్పులపై జాతీయ జెండాలు, చిన్న కళాకృతులను చెక్కడంతో కళను గుర్తించిన సాక్షి ప్రచురణతో ఆమెలోని నైపుణ్యానికి మరింత మెరుగులు దిద్దడం ఆరంభించింది. తరువాత ఆమె భగవద్గీతలోని 18 అధ్యాయాలలో 700 శ్లోకాలు పెన్సిల్ లిడ్‌పై చెక్కింది. పెన్సిల్ లిడ్స్‌పై ప్రధాని నరేంద్రమోదీ జీవిత చరిత్ర, తరువాత సేమ్యాలపై జాతీయగీతం, మహానేత, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జీవిత చరిత్ర, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్ర, అమరజీవి పొట్టి శ్రీరాములు, మాజీ సీఎం ఎన్టీఆర్ జీవిత చరిత్ర, పుట్టపర్తి సాయిబాబా చరిత్ర, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి జీవితం, సినీ దర్శకులు ఎస్ఎస్ రాజమౌళి, హాస్యనటుడు, మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్, ఎంఎస్ రెడ్డిల జీవిత చరిత్రలను కూడా ఆమె పెన్సిల్ లిడ్స్‌పై చెక్కి వారి కుటుంబ సభ్యులను కలిసి అందించారు. అలాగే బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్‌ను కలసి గాంధీజీ చరిత్రను బహూకరించారు. కరుణానిధి చరిత్రను గత వారంలో ముఖ్యమంత్రి కరుణానిధి కుమారుడు స్టాలిన్‌ను చెన్నైలో కలసి బహూకరించారు.



అంబేద్కర్ జీవిత చరిత్ర పెన్సిల్ పటంతో మహిత

వైభవంగా శింగరకొండ తిరునాళ్ల



బంగారు పూత తొడుగులో ప్రసన్నాంజనేయస్వామి మూలవిరాట్టు

- ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలకు పోటెత్తిన భక్తులు
- స్వామివార్లను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అద్దంకి/అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీ నరసింహ స్వామివార్ల 68వ వార్షిక తిరునాళ్ల అంగరంగా వైభవంగా జరుగుతోంది. శుక్రవారం తిరునాళ్ల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోట శ్రీనివాసకుమార్, ఆలయ ఏసీ సుభద్ర సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, ఉచిత దర్శనంతోపాటు, రూ.50, రూ.100 ప్రత్యేక దర్శన క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. క్యూలైన్లలోని భక్తులకు మజ్జిగ, మంచినీరు పిల్లలకు పాలు, బిస్కెట్లతోపాటు, భక్తులకు ఉచిత ప్రసాదం పింపణీ చేశారు. వివిధ బ్యాంక్ బ్రాంచ్‌లు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీరు ఉచితంగా పంపిణీ చేశారు.

ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖులు..

ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ బాచిన చెంచుగరటయ్య దంపతులు, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, తనయుడు చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, మార్కెటింగ్ అండ్ కో అపరేషన్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి దంపతులు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, అద్దంకి మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి దంపతులు, ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో నిర్వహించిన కల్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండపైకి భవిష్య పాఠశాల, సాయి స్కూల్ ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు.

వివిధ శాఖల ఆధ్వర్యంలో పర్యవేక్షణ..

విద్యుత్ శాఖ, మోదేపల్లి పీహెచ్‌సీ, పంచాయతీ రాజ్, పోలీసు, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, ఫైర్, మున్సిపాలిటీ, మండల పరిషత్ స్టాల్స్ ఏర్పాటుతో కార్యక్రమాలను పర్యవేక్షణ చేశారు. వివిధ బ్యాంక్ బ్రాంచ్‌లు, దత్త హ్యూమన్ సర్వీస్, వాసవి వనిత క్లబ్, రోటరీ స్వచ్ఛంద సేవా సంస్థలు అదే విధంగా అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన సత్రాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం నిర్వహించారు. అద్దంకి ఆర్టీసీ డిపో నుంచి ప్రతి ఐదు నిమిషాలకు ఒక ప్రత్యేక బస్సు నడిపారు. తిరునాళ్ల సందర్భంగా క్షేత్రానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన బొమ్మల దుకాణాలు, చెరుకు విక్రయ దుకాణాలు, వివిధ వస్తువులతో నిర్వహించిన సంతల్లో భక్తులు వస్తువులను కొనుగోలు చేశారు. అదే విధంగా తిరునాళ్లలో ఏర్పాటు చేసిన జైంట్ వీల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసులు అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి శిద్దా దంపతులు



ఆశీర్వచనం అందుకుంటున్న కృష్ణచైతన్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ



వేదపండితుల నుంచి ఆశీర్వచనం అందుకుంటున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి



కల్యాణంలో గరటయ్య దంపతులు



ప్రత్యేక పూజల్లో వైవీ భద్రారెడ్డి దంపతులు



తిరుణాళ్లలో ఏర్పాటు చేసిన బొమ్మల దుకాణం



ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం, వెంకటేష్



ప్రత్యేకాలంకరణలో లక్ష్మీనరసింహస్వామి



క్యూలైన్‌లో కిక్కిరిసిన భక్తులు



విద్యుత్ దీపాలంకరణలో ప్రభలు

అభ్యర్థులను గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలి



కరపత్రాలు అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్



పంగులూరులో నాయకులతో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



గన్నవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ రజనీ



మున్నంగివారిపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జెడ్పీటీసీ లక్ష్మీనారాయణమ్మ

చీరాల: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం చీరాలలోని శ్రీమేధావి జూనియర్ కాలేజీ అధ్యాపకులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, బాలకృష్ణ పాల్గొన్నారు.

చినగంజాం/యద్దనపూడి/మార్టూరు: ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ కోమట్ల శివరామరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మండలంలోని సోపిరాల, చినగంజాం, కడవకుదురు గ్రామాల్లో పర్యటించి పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు ఆమంచి వెంకట సుబ్బారావు, పాదర్తి ప్రకాష్, పీ లక్ష్మీనారాయణ, వీవీఆర్ ప్రసాద్, శ్రీరామకృష్ణ, మేడికొండ సునీల్, సూర్యనారాయణ రెడ్డి, దానియేలు, రామ్‌లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

➤ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా మార్టూరు మండలంలోని వలపర్ల, ద్వారకపాడు గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామాలలోని ఇతర ఓటర్లకు స్లిప్పులు పంచి శ్యాంప్రసాదరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.

➤ పట్టభద్రుల స్థానానికి పార్టీ మద్దతుతో పోటీచేస్తున్న శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ యద్దనపూడి మండలంలోని చిమటవారిపాలెం, మున్నంగివారిపాలెం, తనుబొద్దివారిపాలెం, గన్నవరం గ్రామాల్లో జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ధూళ్లిపాళ్ల వేణు, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్‌కుమార్, సర్పంచ్ టీ వీరారెడ్డి, మున్నంగి బసివిరెడ్డి, గోరంట్ల సాంబయ్య, మువ్వల రాంబాబు, కోడూరి నాగరాజు, టీ వెంకటేష్, జీ సుబ్బారాయుడు పాల్గొన్నారు. ఎంపీపీ పులగం రజనీ ఆధ్వర్యంలో యద్దనపూడి, యనమదల, గన్నవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ ఐమాల శ్యాంసన్, ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, సర్పంచ్ అన్నమ్మ, సుమలత, బాలకృష్ణ, కృష్ణయ్య, చెరుకూరి వేణు, దొడ్డా రవి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జే.పంగులూరు: వైఎస్సార్ సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరుపున పోటీచేస్తున్న అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, ఏపీ శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో మంగళవారం మండల పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆర్ వెంకటసుబ్బారావు, సర్పంచ్ జీ నాగేంద్రం, రామారావు పాల్గొన్నారు.